www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
అనంతపురము జిల్లా / శ్రీ సత్యసాయి జిల్లా

# సీఎం చంద్రబాబుని కలిసిన గడ్డం సుబ్రహ్మణ్యం



**అనంతపురం,జూన్24.అక్షర టైమ్స్:-** విజయవాడలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని బుధవారం అనంతపురం పట్టణం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గడ్డం సుబ్రహ్మణ్యం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అందులో భాగంగా గడ్డం సుబ్రహ్మణ్యం చంద్రబాబు నాయుడు ఇరువురు చాలాసేపు అనంతపురం జిల్లా పరిస్థితుల పైన చర్చించినట్టు తెలుస్తుంది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడుతో గడ్డం సుబ్రహ్మణ్యం జిల్లా పరిస్థితులు, పార్టీ కోసం అనునిత్యం కష్టపడినటువంటి పార్టీ కార్యకర్తల గురించి అనేక విషయాలు సీఎం చంద్రబాబు నాయుడుకి వివరించడం జరిగిందని, అనంతపురం జిల్లా నే కాకుండా అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కోసం ఎంతోమంది సెకండ్ గ్రేడ్ నాయకుల నుండి క్రింది స్థాయి జెండా మోసే కార్యకర్త వరకు పార్టీ అభివృద్ధి కోసం, గతంలోని వైయస్సార్సీపి ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు, నిబంధనలు పెట్టినా వాటిని లెక్కచేయకుండా అహర్నిశలు కష్టపడి తెలుగుదేశం పార్టీ విజయం కోసం ఎంతో కష్టపడ్డారని, వారందరికీ మన ప్రభుత్వ హయాములో తగిన ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, సరైన న్యాయం చేయాలని కోరినట్లు తెలుస్తున్నది. ఇందుకు సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు నాయుడు పార్టీ కోసం, పార్టీ విజయం కోసం కష్టపడి పని చేసిన ప్రతి నాయకుడికి, కార్యకర్తకు సరైన గుర్తింపుతోపాటు, ప్రాధాన్యత ఉంటుందని గడ్డం సుబ్రహ్మణ్యం కు హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది. గడ్డం సుబ్రహ్మణ్యం ఎన్ని పార్టీలు వచ్చినా, ఎన్ని ప్రభుత్వాలు ఏర్పడిన అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కోసం ఒక సీనియర్ నాయకుడుగా భావించకుండా ఒక సామాన్య కార్యకర్తగా పని చేసినటువంటి వ్యక్తి, ఇప్పుడు చంద్రబాబు నాయుడుని కలవడంతో జీవితంలో ఏదో ఒక కీలక పదవి ఇస్తున్నారేమో అన్న అనుమానాలు అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో వ్యక్తమవుతున్నాయి.

# ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో 36 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన మంత్రి సత్య కుమార్ యాదవ్

**36 మంది లబ్ధిదారులకు రూ.22.66 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేత**

**ధర్మవరం ప్రజల కోసం రూ.9.89 కోట్ల వైద్య సహాయం అందించాం**

**సీఎంఆర్ఎఫ్,ఎల్ఓసీల ద్వారా 950 కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా భరోసా కల్పించాం : మంత్రి సత్యకుమార్ యాదవ్**



**ధర్మవరం,జూన్24.అక్షర టైమ్స్:-** ప్రజల కష్టాల్లో అండగా నిలవడం, అవసర సమయంలో భరోసా కల్పించడం ప్రతి ప్రజా ప్రతినిధి ధర్మమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని బుధవారం ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో మంత్రి స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ధర్మవరం నియోజకవర్గానికి చెందిన మొత్తం 36 మంది లబ్ధిదారులకు, రూ. 22,66,169/- లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ... ప్రజల ఆరోగ్యం విషయంలో ఎలాంటి రాజీ ఉండదు. చికిత్స కోసం మరియు చికిత్స అనంతరం ఎవరూ డబ్బులేక వెనుకబడకూడదనే ఉద్దేశంతో అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సహాయం చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. అలాగే, నేటితో అందించిన చెక్కులతోపాటు ధర్మవరం నియోజకవర్గంలో ఇప్పటివరకు మొత్తం 950 మంది లబ్ధిదారులకు రూ. 9,89,52,135/- కోట్ల మేర ఆర్థిక సహాయాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఫ్), ఎల్ఓసీల ద్వారా అందజేశామని మంత్రి వెల్లడించారు. ప్రజల ఆరోగ్య అవసరాల కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, అవసరమైన ప్రతి సందర్భంలో సహాయం అందించేందుకు కట్టుబడి ఉందని చెప్పారు. ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి అవసరం వచ్చినా తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వెంటనే స్పందించడం తన బాధ్యతగా భావిస్తున్నానని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమం మరియు అభివృద్ధి రెండూ సమన్వయంతో ముందుకు సాగుతున్నాయని, ప్రజలకు అవసరమైన ప్రతి సందర్భంలో ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబిలేసు, పట్టణ మరియు మండలాల అధ్యక్షులు జింక చంద్ర, గొట్లూరు చంద్ర, ఆకులేటి భాస్కర్, రాము, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి, కోటి సుధా, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు అనిల్, కొంక నాగార్జున, అంబటి సతీశ్, భక్తవత్సలం నాయుడు, పూలకుంట్ల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# అమృత్-2 పథకానికి 78 కోట్ల రూ,ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు భూమిపూజ






**రాయదుర్గం,జూన్24.అక్షర టైమ్స్:-** రాయదుర్గం పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం రూ.78 కోట్ల వ్యయంతో అమృత్--2 పథకాన్ని మంజూరు చేసిందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. రాయదుర్గం పట్టణంలో బుధవారం ఆయన అమృత్ బి2 పథకానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పట్టణ అభివృద్ధిలో తాగునీటి వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలో మంచినీటి వ్యవస్థ మెరుగుపరచడంతో పాటు విస్తరణకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. పెరుగుతున్న పట్టణ జనాభా అవసరాలకు అనుగుణంగా తాగునీటి విస్తరణ ఆవశ్యకత గురించి రాష్ట్ర ముఖ్యమంత్రికి విన్నవించానన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో ఈ పథకం రాయదుర్గానికి మంజూరు అయిందన్నారు. రాయదుర్గం పట్టణంలో చాలా కాలంగా కొనసాగుతున్న మంచినీటి సమస్యకు అమృత్ -2తో శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. గతంలో తాగునీటి కోసం స్థానిక బోర్లపై ఆధారపడిన రాయదుర్గానికి తొలిసారి అప్పటి ఎమ్మెల్యే పాటిల్ వేణుగోపాల్ రెడ్డి రక్షిత మంచినీరు అందించే పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. క్రమంగా పెరుగుతున్న ప్రజల అవసరాలకు అనుగుణంగా శివారు ప్రాంతాల్లో అనేక కాలనీలు విస్తరించాయన్నారు. తాజా అవసరాల దృష్ట్యా పట్టణంలో సుమారు 12వేల కుళాయిలకు మంచినీరు సరఫరా చేయాల్సి వస్తోందన్నారు. ఇందుకోసం కనేకల్లు ప్రాంతంలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నుండి 16.5 కిలోమీటర్ల మేర కొత్త పైప్ లైన్ ఏర్పాటు చేయబోతున్నట్లు వివరించారు. పట్టణ సమీపంలోని నీటి శుద్ధి కేంద్రానికి నీటిని తరలించి అక్కడ శుద్ధికరించిన నీటిని కోతి గుట్ట, మొలకల్మూరు చెక్ పోస్ట్, బళ్లారి రోడ్డు, గౌడ లేఔట్ ప్రాంతాల్లో ఏర్పాటు చేయబోయే రక్షిత మంచినీటి ట్యాంకులకు నీటిని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఆయా ట్యాంకుల పరిధిలో సుమారు 74 కిలోమీటర్ల మేర డిస్ట్రిబ్యూషన్ పైప్లైన్ ద్వారా నీటిని శివారు కాలనీలకు, పట్టణ అవసరాలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పనులు పూర్తయితే 18125 కుళాయిలకు 20 ఏళ్ల పాటు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వచ్ఛమైన తాగునీరు ఇస్తామన్నారు. మరోవైపు పట్టణ ప్రజల 50 ఏళ్ల శాశ్వత అవసరాలను దృష్టిలో ఉంచుకొని మరో బృహత్తర పథకాన్ని ప్రతిపాదించడం జరిగిందన్నారు. పీఏబీఆర్ నుండి పట్టణానికి నేరుగా పైప్ లైన్ ద్వారా నీటిని తీసుకొచ్చే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో అనుకున్న లక్ష్యం మేరకు 50 ఏళ్ల పాటు శాశ్వత మంచినీటి కొరత లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అమృత్ -2 పనులు నాణ్యతతో, నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి అయ్యేలా అధికారులు, సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ పథకం రాయదుర్గం అభివృద్ధి చరిత్రలో మరో మైలురాయిగా నిలుస్తుందని ఎమ్మెల్యే కాలవ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రసిద్ధ ఆంజనేయస్వామి ఆలయాలకు కొత్త శోభ : ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



**రాయదుర్గం,జూన్24.అక్షర టైమ్స్:-** భక్తులు పరమ పవిత్రంగా భావించి అధిక సంఖ్యలో దర్శించుకునే మూడు ప్రసిద్ధ ఆంజనేయస్వామి దేవాలయాల పునర్నిర్మాణ పనులు ప్రారంభమైనట్లు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. మురిడి ఆంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు బుధవారం ఆయన భూమిపూజ చేసిన సందర్భంగా మీడియాతో మాట్లాడారు. నేమకల్లు, మురిడి, కసాపురం ఆంజనేయస్వామి దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలుగా ప్రసిద్ధి చెందాయని, ముఖ్యంగా శ్రావణమాసంలో శనివారాలు వేలాది మంది భక్తులు ఈ మూడు క్షేత్రాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేమకల్లు పర్యటన సందర్భంగా ఆంజనేయస్వామి దేవాలయ అభివృద్ధికి రూ.3.70 కోట్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈమేరకు పనులు ప్రారంభమైనట్లు తెలిపారు. అలాగే మురిడి ఆంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను బళ్లారికి చెందిన భక్తుడు గాది లింగప్ప స్వచ్ఛందంగా చేపట్టడం అభినందనీయమన్నారు. కసాపురం ఆంజనేయస్వామి దేవాలయ అభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు వివరించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు, ఆధ్యాత్మిక వాతావరణం కల్పించేలా పనులు చేపట్టామన్నారు. 2027లో వచ్చే శ్రావణమాసానికి ఈ మూడు ఆలయాలు నూతన శోభతో భక్తులకు మరింత ఆధ్యాత్మిక అనుభూతిని అందించేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు.

## నూతన గృహప్రవేశం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కడపల మోహన్ రెడ్డి



**నల్లచెరువు,జూన్24.అక్షర టైమ్స్:-** మండల కేంద్రంలోని స్థానిక సాయిబాబా గుడి దగ్గర వైసిపి రాష్ట్ర పంచాయతీ వింగ్ పర్సన్ ఎనమల ఆనంద రెడ్డి నిర్మించిన నూతన గృహ ప్రవేశంలో మాజీ ఎమ్మెల్యే కడపల మోహన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కడపల మోహన్ రెడ్డి నూతన గృహప్రవేశం చేస్తున్న యనమల ఆనందరెడ్డి కుటుంబ సభ్యులను ఆశీర్వదించి, సుఖ సంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ మొండెం రవి కుమార్ రెడ్డి, మొండెం ప్రవీణ్ కుమార్ రెడ్డి, యనమల సోమిరెడ్డి శేఖర్ రెడ్డి, గ్రామ కన్వీనర్ సూర్య శేఖర్ రెడ్డి , మండెం సతీష్ కుమార్ రెడ్డి , సలీం, జావీద్ వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తచెరువులో డీఈఓ కార్యాలయం ప్రారంభం



**కొత్తచెరువు,జూన్23.అక్షర టైమ్స్:-** శ్రీ సత్యసాయి జిల్లా విద్యా పరిపాలనలో మరో కీలక అడుగు పడింది. కొత్తచెరువు మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి సంయుక్తంగా బుధవారం ప్రారంభించారు.ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కట్ చేశారు. అనంతరం కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యాశాఖకు సంబంధించిన పరిపాలనా వ్యవహారాలు వేగవంతం కావడంతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులకు అవసరమైన సేవలు మరింత సులభంగా అందుతాయని తెలిపారు. జిల్లా విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఈ కార్యాలయం కేంద్ర బిందువుగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలో డీఈఓ కార్యాలయం ఏర్పాటు కావడం ఆనందదాయకమన్నారు. విద్యా రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, భవిష్యత్తులో మరిన్ని సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ విద్యాభివృద్ధి ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.అనంతరం కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఈఓ క్రిస్టప్ప, తహసీల్దార్, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, కళాశాల అధ్యాపకులు, రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రెండు దశాబ్దాల సమస్యను పరిష్కరించిన ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**రాయదుర్గం,జూన్24.అక్షర టైమ్స్:-** డీఎస్సీ 2003 నోటిఫికేషన్ ద్వారా ఎంపికకాబడి ఆలస్యం గా నియామకం పొందిన 7300 ఉపాధ్యాయులు మరియు ఇదే కోవకి చెందిన 3700 ఉద్యోగులు సిపిఎస్ లో కొనసాగుతున్నారు. పాత పింఛను కు అర్హత గల వీరు సుదీర్ఘ కాలం నుంచి ఓ పి ఎస్ ఇవ్వాలని , కేంద్ర ఉత్తర్వు 57 అమలు చేయాలని ప్రభుత్వాలకు వివిధ కార్యాచరణ ల ద్వారా మనవి చేశారు. గత ప్రభుత్వం వీరి సమస్య న్యాయమైనదని గుర్తించినపాటికీ, అమలు చేయలేదు.ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఈ సమస్య న్యాయ సమ్మతమయినది గా భావించి, రెండు దశాబ్దాల సమస్యను నేడు పరిష్కరించి, మొత్తం 11000 ఉద్యోగ ఉపాధ్యాయుల కుటుంబాలలో వెలుగులు నింపడం తో 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు కృతజ్ఞతలు అని ముఖ్యమంత్రి ఫోటో కు రాయదుర్గం వినాయక సర్కిల్ లో పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 2003 డీఎస్సీ ఉపాధ్యాయ ఫోరం జిల్లా కన్వీనర్లు ఎం. మారుతి వర ప్రసాద్, కట్టయ్య, మరియు సంఘ నాయకులు వెంకటరామిరెడ్డి, రామాంజనేయులు, రామచంద్ర , హేమలత, చక్రప్ప , గుమ్మగట్ట రాయదుర్గం , హీరేహాళ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉచిత సంతాన సాఫల్య శిబిరం ను సద్వినియోగం చేసుకోండి

**స్పందన హాస్పిటల్ అధినేతలు డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియా**



**ధర్మవరం,జూన్24.అక్షర టైమ్స్:-** పట్టణంలోని పుట్టపర్తి రోడ్ సాయిబాబా గుడి పక్కన గల స్పందన హాస్పిటల్ లో జూన్ 30వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచిత సంతాన సాఫల్య శిబిరమును నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ అధినేతలు డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక సంవత్సరం పైగా అయినా కూడా గర్భం దాల్చలేకపోతున్నారా? పిసిఓడి నెలసరి సమస్యలతో బాధపడుతున్నారా?, పదేపదే గర్భం శ్రావం అవుతున్నారా? ఐ వి ఎఫ్, ఐ యు ఐ గురించి నిపుణుల సలహా కావాలా? అన్న విషయాలపై వైద్య చికిత్సల ద్వారా సరైన పరిష్కారం అందుతుందని తెలిపారు. పిల్లల్ని కలగడంలో ఇబ్బందిగా ఉందా? ఇప్పటికే ఎన్నో శిబిరాలు జరిగాయని, చాలామందికి పిల్లలు కలగడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం డాక్టర్ వై సోనియా ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, భార్యాభర్తలు ఇద్దరు తప్పనిసరిగా కలిసి రావాల్సి ఉంటుందని వారు తెలియజేశారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9166111901 కు సంప్రదించాలని తెలిపారు. కావున ఈ ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## పెద్దాసుపత్రి వద్ద పేదలకు అన్నదానం




**అనంతపురం, జూన్ 24. అక్షర టైమ్స్:-** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం, శ్రీ విఘ్నేశ్వరాయ నమః శ్రీ సద్గురు సాయినాథ్ మహారాజ్ అన్నప్రసాద సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం చేశారు. నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి, ట్రస్ట్ సభ్యులు ఓబులపతి, నబి రసూల్, రామకృష్ణ, రవికుమార్ వారి సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. సుదూర ప్రాంతాల నుంచి ఆసుపత్రికి వచ్చే పేదలు ఆకలి తీర్చడానికి అదృష్టం ఉండాలన్నారు. దేవుడు మాకు ఇచ్చిన కొంతలో పేదలకు ఏదో ఒక రూపంలో సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. బాధ్యతగా పేదల ఆకలి తీర్చడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఇవాళ దాదాపు 200 మందికి అన్నదానం చేశామని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గురు ఉపదేశం పొంది సన్మార్గంలో జీవనయాణం సాగించండి





**పామిడి, జూన 24. అక్షర టైమ్స్:-** స్థానిక పామిడి పట్టణంలోని రుక్మిణి పాండురంగస్వామి నూతన దేవాలయంలో బుధవారం పండరీపురం శ్రీ క్షేత్ర బోధలేబాబా గురు పరంపర 10వ.పీఠాధిపతి సద్గురు ప్రభాకర బోధన మహారాజ్ 108 మంది భక్తులకు ఆయన ఇలా గురూపదేశం చేశారు. జీవన యానం అనే నౌకను ముందుకు తీసుకెళ్లాల్సిన భాద్యత అందరి పై ఉందన్నారు.పామిడిలోని డబ్బీదార్ ఫిర్కా భావసారా క్షత్రియ సమాజ్ నిర్మించిన రుక్మిణి పాండురంగస్వామి దేవాలయం లో జ్ఞానేశ్వరి గీత 9,12అధ్యాయలాలలోని శ్లోకాలను పాటించడం మానవ జీవితాలలో ఆధ్యాత్మిక చింతన పెంపొందిస్తుందని స్వామి తెలిపారు. భావసారా క్షత్రియ భజన మండలి ఆధ్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహించారు.

## పామిడి బస్టాండ్‌లోకి రాని

# బస్సులు - ప్రయాణికుల ఇబ్బందులు




**పామిడి,జూన్24.అక్షర టైమ్స్:-** పామిడి ఆర్టీసీ బస్టాండ్‌లోకి కొన్ని బస్సులు ప్రవేశించకుండా బయట రోడ్డుపైనే ఆగుతుండటంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నట్లు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.ముఖ్యంగా వికలాంగులు,వృద్ధులు, మహిళలు, చిన్నారులతో ప్రయాణించే వారు బస్సులు ఎక్కడానికి ఇబ్బందులు పడుతున్నారు. బస్టాండ్‌లోకి రావాల్సిన కొన్ని సర్వీసులు ప్రధాన రహదారిపైనే ఆగి ప్రయాణికులను ఎక్కించుకుంటున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో ప్రయాణికులు సామాన్లతో రద్దీ రహదారిపైకి వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్‌లో అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ బస్సులు లోపలికి రాకపోవడం వల్ల ప్రయాణికులు గందరగోళానికి గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తపరుస్తున్నారు. రహదారిపై బస్సులు ఆగడం వల్ల ట్రాఫిక్ సమస్యలు కూడా తలెత్తుతున్నాయని, అధికారులు స్పందించి అన్ని సర్వీస్ బస్సులు బస్టాండ్‌లోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. పామిడి బస్టాండ్ ద్వారా రోజూ వేలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుండటంతో సమస్యను వెంటనే పరిష్కరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. స్థానిక గురకకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, మరియు ఆయన తనయుడు పామిడి ఇంచార్జ్ ఈశ్వర్ వెంటనే స్పందించి ఆర్టీసీ డిఎం,ఆర్ఎంలతో చర్చించి స్థానిక పామిడి ఆర్టీసీ బస్టాండ్ లోనికి బస్సులన్నీ ప్రవేశించేటట్లు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# హట్టహాసంగా మొహర్రం సంబరాలు



పెద్దవడుగూరు,జూన్24.అక్షర టైమ్స్:- మండల కేంద్రమైన పెద్దవడుగూరు లో పీర్ల చవిడి వద్ద ప్రతి ఏటా జరిగే మొహరం వేడుకలను ఆనవాయితీగా వస్తోంది. పెట్టమెరమెన జలదికి తరి వెళ్లేంతవరకు వైభవంగా మొహరం ఉత్సవాలను నిర్వహిస్తారు. ఈ పీర్లకు ఎంతొ మహిమ ఉందని, ఈ పీర్లను పూజిస్తే భక్తుల కోరిన కోర్కెలు నెరవేరుతాయని ఈ ప్రాంత ప్రజలు ఎంతగానో నమ్ముతున్నారు. మొక్కుబడులు ఉన్న భక్తులు పూల భాషికాలు సమర్పించడం, మొక్కుబడులను తీర్చుకుంటూ ఉంటారని గ్రామస్తులంటున్నారు. ఈ మొహరం వేడుకలకు ప్రతి ఏటా వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పీర్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తారు. స్వామివారిని అగ్నిగుండ ప్రవేశం నిర్వహిస్తారు. తెల్లవారుజామున పీర్లను ఊరేగిస్తారు.అనంతరం పీర్లను జల్ది కార్యక్రమానికి తీసుకెళ్తారు.జల్ది కార్యక్రమం అనంతరం పీర్ల పండుగ ముగుస్తుందని మొహరం పండుగ కమిటీ సభ్యులు తెలిపారు.

## ఇంటింటికి కుళాయి పథకం భూమి పూజ
## కోసం స్థలం పరిశీలించిన టీడీపీ నాయలులు గోపీ

జిందాల్ ప్రతినిధులు



**కళ్యాణదుర్గం,జూన్24.అక్షర టైమ్స్:-** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మున్సిపాలిటీలోని సమగ్ర మంచినీటి పథకం ద్వారా ప్రతి ఇంటికి కుళాయి వేయించి స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు 179 కోట్ల రూపాయలతో పీఏబీఆర్ డ్యామ్ నుంచి పైప్ లైన్ వేసి అందించేందుకు శుక్రవారం రోజున భూమిపూజ చేయనున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు.నేడు టీడీపీ నాయకులు గోపి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ జయం ఫణి అబ్దుల్ రహిమాన్, పట్టణ పార్టీ అధ్యక్షులు మాదినేని మురళి, జనసేన ఇంచార్జ్ బాల్యం రాజేష్, కార్తిక్, అనిల్, ఆకుల రహిమాన్, ఇస్మాయిల్, వెంకటేషులు, దొణస్వామి, ఉమేష్ గౌడ, మున్సిపల్ కమీషనర్ వంశీ కృష్ణ భార్గవ్, జిందాల్ ప్రతినిధులు భూమిపూజ స్థలాన్ని పరిశీలించారు.

# ప్రింటర్ మరియు మైక్ సెట్ ను పాఠశాలకు వితరణ చేసిన ప్రముఖులు

విశ్రాంత ఉపాధ్యయిలు ఆర్ విజయ్ కుమార్

ఐటీ ఉద్యోగి నటేష్



**కళ్యాణదుర్గం,జూన్24.అక్షర టైమ్స్:-** అంతపురం జిల్లా కంబదూరు మండలం ములకనూరు గ్రామములో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు అవసరం ఐన వస్తువులు ప్రింటర్ మరియు మైక్ సెట్ ను పాఠశాలకు వితరణ చేసినారు వివరాలకు వెళితే మూలకనూరు ఉన్నత పాఠశాల నందు పనిచేస్తూ రిటైర్డ్ అయిన ఉద్యోగి టీచర్ అగ్రహారం విజయ్ కుమార్ పాఠశాలకు ఉపయోగపడే ప్రింటర్ ను దాదాపుగా 20000 రూపాయలు విలువచేసే ప్రింటర్ ను పాఠశాలకు తన జ్ఞాపకంగా వితరణ చేశారు,అదేవిధంగా పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా పని చేస్తున్నా ఎస్ పరమేశ్వరప్ప ప్రియతమ శిష్యుడు ఐటి ఉద్యోగి నటేష్ తనవంతు సహాయంగా పాఠశాలకు దాదాపుగా 20,000 వేలు పైచిలుకు విలువ కలిగిన మైక్ సెట్ ను బహుమానంగా తన జ్ఞాపకముగా పాఠశాలకు అందజేశారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్ పరమేశ్వరప్ప మాట్లాడుతూ పాఠశాలకు ఉపయోగపడే వస్తువులు ఈ రీతిగా పెద్దలు రిటైర్డ్ టీచర్ అగ్రహారం విజయకుమార్మరియు నా ప్రియ శిష్యుడు నటేష్ ఇవ్వడం నాకు చాలా గర్వంగా ఉన్నది భావితరాలకు ఈ వస్తువులు ఉపయోగపడతాయి అందుకు తగిన జాగ్రత్తగా వీటిని మేము వాడుకొని విద్యార్థుల అవసరాలకు ఉపయోగించుకుంటామని ఈ సందర్భంగా తెలియజేసినాడు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు జిల్లా జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు కే చిత్తప్ప, టీచర్ జయలక్ష్మి టీచర్ కళ్యాణి టీచర్ శివానంద టీచర్ సురేష్ పిడి శివయ్య మారుతి వెంకటేష్ విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా పాఠశాలకు బహుమతులు అందజేసిన వారిద్దరిని అందరూ గొప్పగా ప్రశంసించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ధర్మవరంలో ఘనంగా మహాశాంతి ప్రతిష్ఠ కుంభాభిషేక మహోత్సవాలు

శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి మహోత్సవాల్లో
పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్
ధర్మవరం ప్రజల సుఖసంతోషాల కోసం
చెన్నకేశవ స్వామిని ప్రార్థించాను
చెన్నకేశవ స్వామి కృపతో ధర్మవరం
సర్వతోముఖాభివృద్ధి సాధించాలి : మంత్రి
సత్యకుమార్ యాదవ్





**ధర్మవరం,జూన్24.అక్షర టైమ్స్:-** ధర్మవరం పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో 12 సంవత్సరాలకు ఒకసారి అత్యంత వైభవంగా నిర్వహించే మహాశాంతి ప్రతిష్ఠ మరియు కుంభాభిషేక మహోత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ దివ్య కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. మహోత్సవాల్లో భాగంగా తెల్లవారుజామున శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపారు. అనంతరం వేదపండితులు మంత్రోచ్చారణల నడుమ స్వాతి పుణ్యాహ వచనం నిర్వహించి యాగశాల, ఆలయ పరిసరాలను పవిత్రం చేశారు. తరువాత ఆగమ శాస్త్రోక్తంగా నిత్య మాతృక హోమాలు, పంచసూత హోమాలు నిర్వహించారు. ఈ హోమాల ద్వారా దైవ శక్తులను ఆవాహన చేసి మహోత్సవానికి మరింత ఆధ్యాత్మిక వైభవం చేకూర్చారు. హోమ కార్యక్రమాల అనంతరం అత్యంత పవిత్ర ఘట్టమైన మహా పూర్ణాహుతి నిర్వహించబడింది. అగ్నిదేవునికి సమస్త సమర్పణలను అర్పిస్తూ లోకక్షేమం, ప్రజల శ్రేయస్సు, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్, ఆలయానికి చేరుకుని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేదమంత్రాల నడుమ పూర్ణకుంభ స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి ప్రముఖ వైష్ణవ పీఠాధిపతి త్రిదండి అష్టాక్షరి సంపత్ కుమార్ రామానుజ జీయర్ స్వామిని కలిసి ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జీయర్ స్వామి వారు మంత్రి గారిని ఆశీర్వదిస్తూ ప్రజాసేవలో మరింత విజయాలు సాధించాలని, ధర్మవరం నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి చెందాలని ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మహాశాంతి ప్రతిష్ఠ, జీర్ణోద్ధరణ, మహా సంప్రోక్షణ మరియు కుంభాభిషేక మహోత్సవాలలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... ధర్మవరం ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని స్వామివారి వద్ద ప్రార్థించినట్లు తెలిపారు. నియోజకవర్గం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం, ఆరోగ్యం కలగాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో మరింత వేగంగా ముందుకు సాగాలని స్వామి వారి ఆశీస్సులు కోరినట్లు తెలిపారు. ఆధ్యాత్మిక శక్తి సమాజానికి సానుకూల దిశను చూపిస్తుందని, ఇటువంటి మహోత్సవాలు ప్రజల్లో భక్తి, ఐక్యత, సాంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయని మంత్రి అన్నారు. శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం ధర్మవరం ప్రాంత ప్రజల ఆధ్యాత్మిక కేంద్రంగా ఎంతో విశిష్టత కలిగి ఉందని, ఇలాంటి దివ్య కార్యక్రమాలు ప్రాంతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఈ మహోత్సవ కార్యక్రమంలో త్రిదండి అష్టాక్షరి సంపత్ కుమార్ రామానుజ జీయర్ స్వామి, ఎండోమెంట్ జిల్లా అధికారి నరసింహారాజు, ఈ.ఓ. బిఆర్. వెంకటేశులు, అడ్ హక్ కమిటీ చైర్మన్ చెన్నంశెట్టి జగదీశ్వర ప్రసాద్, ఆలయ అర్చకులు, దేవస్థాన కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో 36 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన మంత్రి సత్య కుమార్ యాదవ్

36 మంది లబ్ధిదారులకు రూ.22.66 లక్షల
ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేత
ధర్మవరం ప్రజల కోసం రూ.9.89 కోట్ల వైద్య
సహాయం అందించాం
సీఎంఆర్ఎఫ్,ఎల్ఓసీల ద్వారా 950
కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా
భరోసా కల్పించాం : మంత్రి సత్యకుమార్ యాదవ్




**ధర్మవరం,జూన్24.అక్షర టైమ్స్:-** ప్రజల కష్టాల్లో అండగా నిలవడం, అవసర సమయంలో భరోసా కల్పించడం ప్రతి ప్రజా ప్రతినిధి ధర్మమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని బుధవారం ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో మంత్రి స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ధర్మవరం నియోజకవర్గానికి చెందిన మొత్తం 36 మంది లబ్ధిదారులకు, రూ. 22,66,169/- లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ... ప్రజల ఆరోగ్యం విషయంలో ఎలాంటి రాజీ ఉండదు. చికిత్స కోసం మరియు చికిత్స అనంతరం ఎవరూ డబ్బులేక వెనుకబడకూడదనే ఉద్దేశంతో అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సహాయం చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. అలాగే, నేటితో అందించిన చెక్కులతోపాటు ధర్మవరం నియోజకవర్గంలో ఇప్పటివరకు మొత్తం 950 మంది లబ్ధిదారులకు రూ. 9,89,52,135/- కోట్ల మేర ఆర్థిక సహాయాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF), ఎల్ఓసీల ద్వారా అందజేశామని మంత్రి వెల్లడించారు. ప్రజల ఆరోగ్య అవసరాల కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, అవసరమైన ప్రతి సందర్భంలో సహాయం అందించేందుకు కట్టుబడి ఉందని చెప్పారు. ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి అవసరం వచ్చినా తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వెంటనే స్పందించడం తన బాధ్యతగా భావిస్తున్నానని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమం మరియు అభివృద్ధి రెండూ సమన్వయంతో ముందుకు సాగుతున్నాయని, ప్రజలకు అవసరమైన ప్రతి సందర్భంలో ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబిలేసు, పట్టణ మరియు మండలాల అధ్యక్షులు జింక చంద్ర, గొట్లూరు చంద్ర, ఆకులేటి భాస్కర్, రాము, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి, కోటి సుధా, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు అనిల్, కొంక నాగార్జున, అంబటి సతీశ్, భక్తవత్సలం నాయుడు, పూలకుంట్ల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరం సమగ్ర అభివృద్ధిపై మంత్రి సత్య కుమార్ యాదవ్ కీలక సమీక్ష

స్మశాన వాటిక, పట్టణ సుందరీకరణ, పార్క్
ఏర్పాటు,తాగునీటి సమస్యలపై
అధికారులకు కీలక ఆదేశాలు
ధర్మవరం పట్టణాభివృద్ధికి వేగం పెంచండి
అధికారులకు మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశం
రూ.1.5 కోట్ల నిధుల విడుదలకు అహుడ వైస్ చైర్మన్
తో మంత్రి నేరుగా చర్చ



**ధర్మవరం,జూన్24.అక్షర టైమ్స్:-** ధర్మవరం పట్టణం, ఎన్డీఏ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులతో పట్టణ అభివృద్ధి పనులపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మవరం పట్టణ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, పట్టణ సుందరీకరణ, భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలపై విస్తృతంగా చర్చించారు. సమావేశంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... ధర్మవరం పట్టణంలో హిందూ స్మశాన వాటిక కోసం మున్సిపల్ పరిధిలో తక్షణమే అనువైన స్థలాన్ని గుర్తించాలని మున్సిపల్ మరియు టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్ అవసరాలకు సరిపోయే విధంగా విశాలమైన స్థలాన్ని పరిశీలించి నివేదిక సమర్పించాలని సూచించారు. అలాగే ధర్మవరం పట్టణ సుందరీకరణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రధాన రహదారులలో ఉన్న డివైడర్ల ఎత్తును పెంచి, వాటిలో ఆకర్షణీయమైన పచ్చని మొక్కలు, చెట్లను నాటాలని, అదేవిధంగా డివైడర్లపై కళాత్మకంగా అద్భుతమైన పెయింటింగ్స్ వేయించి పట్టణానికి కొత్త అందాన్ని తీసుకురావాలని అధికారులకు సూచించారు. ధర్మవరం ఒక ఆదర్శ పట్టణంగా నిలిచేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఇక ధర్మవరం చెరువు కట్ట ప్రాంత అభివృద్ధిపై కూడా మంత్రి ప్రత్యేకంగా చర్చించారు. చెరువు కట్టపై పెరిగిన జంగిల్ మరియు పొదలను పూర్తిగా తొలగించి, ఆ ప్రాంతాన్ని శుభ్రపరిచి ప్రజలకు ఆహ్లాదకరంగా ఉండేలా నూతన పార్క్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కుటుంబాలతో కలిసి ప్రజలు విశ్రాంతి తీసుకునేలా, పిల్లలు ఆడుకునేలా ఆధునిక సదుపాయాలతో పార్క్‌ను అభివృద్ధి చేయాలని చెప్పారు. ధర్మవరం పట్టణంలో తాగునీటి సమస్య ఎట్టి పరిస్థితుల్లోనూ రాకూడదని మంత్రి అధికారులకు స్పష్టం చేశారు. పట్టణ ప్రజలకు నిరంతరం తాగునీరు అందించేందుకు అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ధర్మవరం పట్టణానికి సంబంధించిన అహుడా వద్ద పెండింగ్‌లో ఉన్న రూ. 1.5 కోట్ల నిధుల విడుదల అంశంపై మంత్రి స్వయంగా అహుడ వైస్ చైర్మన్ తో ఫోన్ ద్వారా మాట్లాడి, పెండింగ్ నిధులను వీలైనంత త్వరగా విడుదల చేయాలని కోరారు. నిధులు విడుదలైన వెంటనే నీటి సరఫరా పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చివరగా మంత్రి మాట్లాడుతూ, ధర్మవరం అభివృద్ధి విషయంలో రాజీ ఉండదని, పట్టణ ప్రజలకు అత్యుత్తమ మౌలిక వసతులు అందించడమే తమ లక్ష్యమని అన్నారు. ప్రజలకు అవసరమైన ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని దశలవారీగా అమలు చేస్తామని, ధర్మవరాన్ని మరింత అభివృద్ధి చెందిన పట్టణంగా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా పనిచేస్తామని తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య, మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కసాపురం ఎఎస్ఐ బండారు
# నారాయణ అనారోగ్యంతో మృతి

స్వస్థలమైన పామిడిలో అంత్యక్రియలు

జిల్లా ఎస్పీ జగదీష్ సంతాపం

తక్షణ సహాయంగా రూ. 2 లక్షలు అందజేత



**పామిడి,జూన్24.అక్షర టైమ్స్:-** గుంతకల్లు నియోజవర్గంలోని కసాపురం పోలీస్ స్టేషన్‌లో ఏ ఎస్ ఐ గా విధులు నిర్వహిస్తున్న బండారు నారాయణ అనారోగ్యంతో మృతి చెందడం పట్ల జిల్లా ఎస్పీ పి.జగదీష్ తీవ్ర దిగ్భ్రాంతి చెందడంతో పాటు సంతాపాన్ని వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న నారాయణ మంగళవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఎస్పీ అంతక్రియల ఖర్చులకు గాను తక్షణ ఆర్థిక సహాయం క్రింద రెండు లక్షల అలా చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అంతేకాకుండా, మృతుని కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.?1993లో కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలో చేరి, సుదీర్ఘ కాలం పాటు సేవలు అందించిన బండారు నారాయణ స్వస్థలం పామిడి పట్టణం. బుధవారం ఆయన మృతదేహానికి పామిడిలో కుటుంబసభ్యులు,బంధుమిత్రులు మరియు పోలీస్ అధికారులు, సిబ్బంది సమక్షంలో అంత్యక్రియలు నిర్వహించారు. తోటి సిబ్బంది ఆయన సేవలను స్మరించుకుంటూ అశ్రు నివాళులు అర్పించారు?ఈ కార్యక్రమంలో కసాపురం, పామిడి ఎస్సైలు వెంకటస్వామి, రాఘవేంద్రప్ప, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్ , గాండ్ల హరినాథ్ , లక్ష్మినారాయణ మరియు మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు, తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు

## జనసేన నిర్మాణ సమాచార సేకరణ
# కమిటీ సభ్యునిగా గంజికుంట రామకృష్ణ



**నార్పల,జూన్24.అక్షర టైమ్స్:-** జనసేన పార్టీ అనంతపురం పార్లమెంట్ నిర్మాణ సారధుల కమిటీ లో జనసేన పార్టీ నార్పల జనసేన పార్ట్ మండల కన్వీనర్ గంజికుంట రామకృష్ణ సాధక్ రిప్రజెంటివ్ గా నియమితులయ్యారు .ఈరోజు జనసేన అధినేతి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం శ్రీ కొణెదల పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేసి, జనసైనికుల నుంచే భవిష్యత్ నాయకత్వాన్ని తీర్చిదిద్దే లక్ష్యంతో స్వీయ పర్యవేక్షణలో "జనసేన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీలను" నియమిస్తున్నాను అంటూ ట్వీట్ చేసారు . ఈ కమిటీలో ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక సీనియర్ పరిశీలకులు,పార్టీ పట్ల నిబద్ధత, స్థానిక అంశాలపైఅవగాహన కలిగిన ముగ్గురు సీనియర్ నాయకులు నిలకడగా ప్రతి సంవత్సరం సభ్యత్వ నమోదులో పాల్గొన్న ముగ్గురు సాధక్స్ ప్రతిఅసెంబ్లీనియోజకవర్గం నుండి కనీసం ముగ్గురు సాధక్స్ మొత్తం 28 మంది నాయకులు, సాధక్స్ తో "జనసేన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ" ఏర్పాటు చేసారు . వీరికి సహకారం అందించేందుకు పార్టీ కేంద్ర కార్యాలయం తరపున ఐదుగురు సహాయక సిబ్బందిని కూడా నియమించారు.ఈ సందర్బంగా గంజికుంట రామకృష్ణ మాట్లాడుతూ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ న మీద నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యతకు అప్పగించినందుకు ప్రత్యక ధన్యవాదాలు తెలిపారు .అలాగే జిల్లా అధ్యక్షుడు శ్రీ టిసి వరుణ్,నియోజక వర్గ ఇంచార్జి సాకే మురళీకృష్ణ కు జిల్లా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపాడు.ఈ కమిటీ 2014 నుండి జనసేన జెండాను మోస్తున్న జనసైనికులను నాయకులుగా తీర్చిదిద్దేలా పార్టీ నిర్మాణం,పార్లమెంట్ నుండి గ్రామ స్థాయి వరకు, అలాగే వివిధ విభాగాలలో పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారికి, వారి ఆసక్తికి తగిన విధంగా బాధ్యతలు,సేకరించిన సమాచారాన్ని పరిశీలించిన అనంతరం పార్టీ బాధ్యతల కేటాయింపుపై తుది నిర్ణయం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో తీసుకోబడుతుంది.జనసైనికులలోని నాయకత్వ లక్షణాలు, నైపుణ్యం, అంకితభావాన్ని గుర్తించి వారికి నాయకత్వ అవకాశాలు కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి..

**డిపో జేఏసీ కన్వీనర్లు నాగార్జున రెడ్డి,ముత్యాలప్ప**



**ధర్మవరం,జూన్24.అక్షర టైమ్స్:-** ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిపో జేఏసీ కన్వీనర్లు నాగార్జున రెడ్డి, నాగ శేఖర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా రెండవ రోజు కూడా ధర్మవరం డిపో లో భారీ ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఏపీపీ టీడీ ఆర్టీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ ప్రభుత్వం ముందించిన ప్రధాన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని లేని పక్షంలో భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.విద్యుత్ బస్సులను ప్రైవేట్ ఆపరేటర్లకు ఇవ్వకుండా ఆర్టీసీ ద్వారానే నిర్వహించాలని, పినాకిల్ కంపెనీతో ఒప్పందాలు రద్దు చేయాలని, మూసివేసిన డిపోలను వెంటనే తెరిపించాలని, 11వ పి.ఆర్.సి.డి.ఏ అరియర్స్ను వెంటనే చెల్లించాలని వారి డిమాండ్ చేశారు. శ్రీ శక్తి పథకం విజయవంతంగా నడవాలంటే వెంటనే నాలుగు వేలు కొత్త బస్సులను ఆర్టీసీ ద్వారా కొనుగోలు చేయాలని, సర్కులర్ నెంబర్ 1/2019 అన్ని డిపోలలో తప్పనిసరిగా అమలు చేయాలని, ఆర్టీసీ ఉద్యోగులకు విలీనమునకు ముందు ఉన్న పాత పద్ధతిలో రిఫరల్ ఆసుపత్రుల ద్వారా వైద్య సౌకర్యాలు కల్పించాలని, పెండింగు డీఏలు ఐ ఆర్ వెంటనే ప్రకటించాలని, 12వ పి.ఆర్.సి కమిషన్ వేయాలని, ఆర్టీసీలోని అన్ని కేటగిరీలలో ఖాళీగా ఉన్న పదివేల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఆదినారాయణ, బి. నరసింహులు, ముస్తఫా, మధుసూదన్, తిరుమలేష్, హరిబాబు, అరుణమ్మ, పెద్దక్క, సిస్టం సూపర్వైజర్ సుధాకర్, మల్లికార్జున తోపాటు అత్యధిక సంఖ్యలో ఉద్యోగ సోదర సోదరీమణులు, రిటైర్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ధర్మవరం ఎల్ఐసీ కార్యాలయంలో దొంగలు పడ్డారా.?

**పాలసీదారుడి సొమ్ము ఇతరుల ఖాతాలోకి మళ్లిందంటూ ఆరోపణలు**

**ఏజెంట్,డెవలప్మెంట్ ఆఫీసర్ కుమ్మక్కయ్యారంటూ బాధితుడి ఆవేదన**




**ధర్మవరం,జూన్24.అక్షర టైమ్స్:-** ధర్మవరం పట్టణంలోని ఎల్ఐసీ కార్యాలయంలో చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వస్తున్న ఒక పాలసీ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కొత్తచెరువు మండలం దండ్లపల్లి గ్రామానికి చెందిన ప్రతాప్రెడ్డి గత 16 సంవత్సరాలుగా ఎల్ఐసీలో ఒక పాలసీకి క్రమం తప్పకుండా ప్రీమియం చెల్లిస్తున్నట్లు తెలిపారు. పాలసీ మెచ్యూర్ అయిన అనంతరం తనకు రావాల్సిన మొత్తం అందకపోవడంతో వివరాలు ఆరా తీయగా, పాలసీకి సంబంధించిన నగదు తన ఖాతాకు కాకుండా ఏజెంట్ రాజారెడ్డి కుమారుడు అశోక్రెడ్డి ఖాతాలోకి బదిలీ అయినట్లు గుర్తించినట్లు ప్రతాప్రెడ్డి ఆరోపించారు. ఈ విషయం తెలుసుకున్న తర్వాత తాను తీవ్ర ఆందోళనకు గురయ్యానని, ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి చెల్లించిన సొమ్ము ఎలా ఇతరుల ఖాతాలోకి వెళ్లిందని ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంలో ఎల్ఐసీ ఏజెంట్ రాజారెడ్డి మాత్రమే కాకుండా, డెవలప్మెంట్ ఆఫీసర్గా పనిచేస్తున్న దస్తగిరి కూడా పాత్ర పోషించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని బాధితుడు పేర్కొన్నారు. ఇద్దరూ కుమ్మక్కై పాలసీ మొత్తాన్ని ఇతర ఖాతాలోకి మళ్లించినట్లు తనకు అనుమానం ఉందని ఆరోపించారు. ప్రజల భవిష్యత్ భద్రత కోసం పొదుపు చేసే నిధులు ఇలాంటి ఆరోపణల మధ్య చిక్కుకోవడం ఆందోళన కలిగిస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు తక్షణమే విచారణ చేపట్టి నిజానిజాలు వెలికితీయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు డిమాండ్ చేశారు. 16 సంవత్సరాలుగా కట్టిన పాలసీ సొమ్ము ఎక్కడికి పోయింది అని ప్రశ్నిస్తున్న ప్రతాప్రెడ్డి, తనకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు.

# మతం మారిన- మాపై కుల వివక్షత మారలేదు




**అనంతపురం,జూన్24.అక్షర టైమ్స్:-** దళితు క్రైస్తవులకు ఎస్సీ హోదా కలపించాలని, 1950 నాటి రాష్ట్రపతి ఉత్తర్వులను రద్దు పరచాలని, భారత రాజ్యాంగం స్ఫూర్తికి విరుద్ధంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునః సమీక్షించాలని వీసీకే పార్టీ రాష్ట్ర కార్యదర్శి మందల రమేష్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి (ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు) డా. హెచ్ అక్కులప్ప అధ్యక్షతన సభను కొనసాగిస్తూ, దళితులు నివసిస్తున్న గ్రామాలలో, పట్టణాలలో వారి పట్ల అత్యధికంగా కుల వివక్షత దాడులే జరుగుతున్నాయి. మతం మారిన వారి అభివృద్ధి మాత్రం శూన్యమే అంటూ గత 2004 సంవత్సరంలో రంగనాథ మిశ్రా కమిషన్ తేల్చింది. ప్రస్తుతం దళిత క్రైస్తవులు జీవనం, అలాగే ఉందని ప్రస్తుతం కేజీ బాలకృష్ణ కమిషన్ క్షేత్ర స్థాయిలో పర్యటించి పక్క నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందజేయాలని వీసీకే పార్టీ రాష్ట్ర కార్యదర్శి మందల రమేష్ కోరారు. (వక్తులు) ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఐసీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేంద్ర మాట్లాడుతూ 1956లో సిక్కులకు ఏవిధంగా ఎస్సీ హోదా ఇచ్చారో 1990సంలో బౌద్ధులకు ఎస్సీ హోదా ఇచ్చారో అదే తరహాలో దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా ఇవ్వాలని తెలియజేసారు. క్రైస్తవ పాస్టర్ల సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు అనిల్ జోసఫ్ మాట్లాడుతూ.. దళిత క్రైస్తవులందరూ ఉమ్మడిగా పోరాటానికి సిద్ధం అవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కేపీ నారాయణస్వామి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం దళిత హిందువులకు దళిత క్రైస్తవులకు మధ్య గొడవలు సృష్టించి రాజ్యాధికారంకు చేరకుండా కుట్ర పడుతుందని అన్నారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించే వరకు పోరాటాలు చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ నాయకులు అడ్వకేట్ హరిప్రసాద్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు టైలర్ వన్నూరుస్వామి, గోవిందు, యర్ర కుళ్ళయప్ప, ఎల్ఆర్పీఎస్ నాయకులు పూలచర్ల రాజశేఖర్, ఉరవకొండ రాజు, ధనుంజయ్, కురుగుంట ఈశ్వరయ్య, కోత్తురు రామాంజినేయులు, పాస్టర్లు మల్లేష్ పిల్లగుండ్ల కాలనీ రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఈ మొక్కలు మీ ఇంట్లో ఉంటే ఎలాంటి రోగాలు ఉండవు..

## సీజనల్ వ్యాధులు రావు..!



వర్షాకాలంలో చాలా మందికి సహజంగానే దగ్గు, జలుబు వంటి సమస్యలతోపాటు జ్వరాలు కూడా వస్తుంటాయి. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటే ఈ వ్యాధులు అంత సులభంగా తగ్గవు. కనుక మనం అన్ని సీజన్లలోనూ రోగ నిరోధక శక్తిని అధికంగా కలిగి ఉండాలి. అందుకు గాను పలు రకాల మొక్కలు మనకు ఎంతో మేలు చేస్తాయి. ఆయుర్వేద ప్రకారం పలు రకాల మొక్కలు మనకు అద్భుతమైన ఆరోగ్యప్రయోజనాలను అందిస్తాయి. అలాంటి మొక్కల్లో కొన్నింటిని మనం ఇంట్లో పెంచుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. ముఖ్యంగా ఈ మొక్కలను వర్షాకాలం సీజన్లో కచ్చితంగా ఇంట్లో పెంచుకోవాలి. దీంతో ఎప్పటికప్పుడు ఆయా మొక్కల ఆకులను మనం తాజాగా సేకరించి ఉపయోగించుకోవచ్చు. ఇక మనం ఈ సీజన్లో ఇంట్లో కచ్చితంగా పెంచుకోవాల్సిన మొక్కలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**తులసి, పుదీనా..**

తులసి మొక్క దాదాపుగా అందరి ఇళ్లలోనూ ఉంటుంది. దీన్ని ఆధ్యాత్మిక పరంగా ఇంట్లో పెట్టుకుంటారు. కానీ ఆయుర్వేద ప్రకారం తులసి మనకు ఎంతగానో ఉపయోగపడుతుంది. పలు వ్యాధులను నయం చేస్తుంది. ఒక వేళ ఆధ్యాత్మిక పరంగా ఈ మొక్కను ఇంట్లో పెంచుకోకపోయినా ఆరోగ్యం దృష్ట్యా అయినా కూడా ఈ మొక్కను ఇంట్లో పెంచుకోవాలి. తులసి ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఇవి మనల్ని రోగాల నుంచి రక్షిస్తాయి. సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. దగ్గు, జలుబు, జ్వరం తగ్గేలా చేస్తాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. తులసి ఆకులను 3 లేదా 4 తీసుకుని ఉదయం పరగడుపునే నేరుగా అలాగే తినాలి. లేదా తులసి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను అయినా తాగవచ్చు. దీంతో ఆరోగ్యంగా ఉంటారు. ఇక పుదీనా మొక్కలను కూడా ఇంట్లో పెంచుకోవాల్సి ఉంటుంది. ఈ ఆకులు కూడా మనకు ఎంతగానో ఉపయోగపడతాయి. రోగాలను నయం చేస్తాయి. ఈ ఆకులను వంటల్లోనూ ఉపయోగించుకోవచ్చు.

**వాము, కలబంద..**

వాము మొక్కలను కూడా ఇంట్లో పెంచుకోవాలి. ఇవి జీర్ణకోశ, శ్వాసవ్యవస్థ సమస్యలను తగ్గిస్తాయి. వాము ఆకులను కూరల్లో వేసుకోవచ్చు. లేదా ఈ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. ఈ ఆకుల రుచి ఘాటుగా ఉంటుంది కనుక నేరుగా తినలేరు. దగ్గు, జలుబు, అజీర్తి వంటి సమస్యలను తగ్గించేందుకు ఈ ఆకులు ఎంతో మేలు చేస్తాయి. అలాగే కలబందను కూడా ఇంట్లో కచ్చితంగా పెంచుకోవాలి. కొందరు ముళ్ల మొక్క అని చెప్పి కలబందను ఇంట్లో పెంచుకోరు. కానీ ఇది అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కలబంద ఆకుల నుంచి రసాన్ని నేరుగా సేకరించి తాజాగా వాడుకోవచ్చు. ఇందులో కొద్దిగా తేనె, నిమ్మరసం వంటివి కలిపి తాగవచ్చు. లేదా జుట్టు, చర్మానికి కూడా కలబందను ఉపయోగించవచ్చు. కలబంద వల్ల గాయాలు, పుండ్లు త్వరగా మానుతాయి. జీర్ణవ్యవస్థలో ఉండే అల్సర్లు నయమవుతాయి.

**లెమన్ గ్రాస్, కరివేపాకు..**

లెమన్ గ్రాస్ మొక్క చిన్నగా ఉంటుంది కనుక దీన్ని కూడా ఇంట్లో పెంచుకోవచ్చు. ఇది కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. లెమన్ గ్రాస్ మొక్క ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. లేదా ఈ ఆకులను పేస్ట్లా చేసి శిరోజాలకు, చర్మానికి రాయవచ్చు. లెమన్ గ్రాస్ మొక్క ఆకుల్లో యాంటీ ఇన్ఫ్లామేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. ఈ ఆకులతో తయారు చేసిన టీని సేవిస్తే అన్ని రకాల జీర్ణ సమస్యలు తగ్గుతాయి. జ్వరం నుంచి కోలుకుంటారు. ఒళ్లు నొప్పులు తగ్గుతాయి. దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. కరివేపాకు మొక్కను కూడా ఇంట్లో పెంచుకోవాలి. దీని ఆకులను వంటల్లో వేసి తినవచ్చు. లేదా ఈ ఆకుల నుంచి రసం తీసి తాగవచ్చు. వీటిని నేరుగా తినవచ్చు. ఈ ఆకుల రసాన్ని మజ్జిగలో కలిపి సేవించవచ్చు. కరివేపాకును తీసుకుంటున్నా కూడా రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. సీజనల్ వ్యాధులు తగ్గుతాయి. ఇలా ఈ మొక్కలను ఇంట్లో పెంచుకుంటే అన్ని సీజన్లలోనూ ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి.

# 40వేల అమెరికన్ ఉద్యోగులను తొలగించి హెచ్1బీ వీసా హెూల్డర్ల నియామకం




హెచ్1బీ వీసాలపై ట్రంప్ నిర్ణయంతో అమెరికాలో పెద్ద వివాదమే చెలరేగుతున్నది. ఈ ఏడాది అనేక యూఎస్ కంపెనీలు 40వేల మందికిపైగా అమెరికన్ టెక్ ఉద్యోగులను తొలగించి.. వారి స్థానంలో కొత్త విదేశీ ఉద్యోగులను, ప్రధానంగా హెచ్1బీ వీసా హెూల్డర్స్ను నియమించారని వైట్హౌస్ పేర్కొంది. ఈ చర్య అమెరికన్ యువత సైన్స్, టెక్, ఇంజినీరింగ్, స్టెమ్ కెరీర్లపై ఆసక్తిని తగ్గిస్తోందని.. ఇది యూఎస్ జాతీయ భద్రతకు ముప్పును కలిగిస్తోందని వైట్హౌస్ పేర్కొంది. వైట్ హౌస్ విడుదల చేసిన ఫ్యాక్ట్ షీట్ ప్రకారం.. ఒక కంపెనీకి 5,189 %ఎ-1దీ% వీసాలకు ఆమోదం లభించింది. కానీ, అది ఈ సంవత్సరం 16వేల మంది అమెరికన్ ఉద్యోగులను తొలగించింది. మరొక కంపెనీకి 1,698 %ఎ-1దీ% వీసాలకు ఆమోదం లభించగా.. జులై ఒరెగాన్లో 2,400 మంది కార్మికులను తొలగించింది. మూడవ కంపెనీ 2022 నుంచి 27వేల మంది ఉద్యోగులను తొలగించింది.. అదే సమయంలో సదరు కంపెనీ 25,075 %ఎ-1దీ% వీసాలను పొందినట్లుగా పేర్కొంది. మరో కంపెనీ ఫిబ్రవరి 2025లో 1,000 మంది అమెరికన్లను ఉద్యోగాల నుంచి తొలగించగా.. 1,137 %ఎ-1దీ% వీసాలకు ఆమోదం పొందింది. బహిర్గతం చేయని ఒప్పందాల (%చీణూం%) కింద అమెరికన్ ఉద్యోగులను కొన్ని సార్లు తమ విదేశీ ప్రత్యామ్నాయాలకు శిక్షణ ఇవ్వాల్సి వచ్చేదని వైట్హౌస్ వెల్లడించింది. ఈ వివాదం మధ్య, ప్రతి కొత్త %ఎ-1దీ% వీసాకు కంపెనీలు ఇప్పుడు 100,000 డాలర్లు (సుమారు రూ.8.3 మిలియన్లు) ఒకేసారి రుసుము చెల్లించాల్సి ఉంటుందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ప్రోగ్రామ్ దుర్వినియోగాన్ని నిరోధించడానికి, అమెరికన్ ఉద్యోగులు తమ వేతనాలను కోల్పోకుండా నిరోధించడానికి, జాతీయ భద్రతను బలోపేతం చేయడానికి ఈ చర్య తీసుకున్నట్లు వైట్ హౌస్ పేర్కొంది. ఈ రుసుము కొత్త వీసా దరఖాస్తులకు మాత్రమే వర్తిస్తుంది. ఇది గతంలో జారీ చేసిన వీసాలు, వాటి పునరుద్ధరణలను ప్రభావితం చేయబోదు. ఈ నియమం సెప్టెంబర్ 21 నుంచి అమలులోకి వస్తుంది. 2025 లాటరీని గెలుచుకున్న అభ్యర్థుల నుంచి కూడా కొత్త ఫీజులను వసూలు చేయరు. సెప్టెంబర్ 21 కి ముందు దాఖలు చేసిన వీసా దరఖాస్తులకు కొత్త ఫీజులను వసూలు చేయబడవని యూఎస్సీఐసీఎస్ స్పష్టం చేసింది. ట్రంప్ నిర్ణయం భారతదేశ ఐటీ నిపుణులను నేరుగా ప్రభావితం చేయనున్నది. ప్రతి సంవత్సరం అత్యధిక సంఖ్యలో వీసాలను కంపెనీ భారతీయులకు ఇస్తున్నాయి. అయితే, ఇప్పటికే యూఎస్లో పనిచేస్తున్న, వారి వీసాలను పునరుద్ధరించుకునే భారతీయ ఉద్యోగులు ఈ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు.

# తాడిమర్రి లో రాయితీపై వేరుశెనక్కాయవిత్తనాల పంపిణీ



**తాడిమర్రి,జూన్24.అక్షర టైమ్స్:-** తాడిమర్రి మండలంలో వ్యవసాయ శాఖ 40% రాయితీపై వేరుశనక్కాయ పంపిణీ కార్యక్రమం మొదలుపెట్టడమైనది ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ముంటి మడుగు హర్ష, రామ్మోహన్ రెడ్డి. కుళ్లాయి రెడ్డి. గణేష్.రమణారెడ్డి. బీజేపీ నాయకులు చంద్ర.గోవిందు గంగులప్ప . రైతు సోదరులు మహిళా రైతులు మండల రెవెన్యూ అధికారి రెడ్డి లక్ష్మి.మండల పరిషత్ అభివృద్ధి రంగారావు. మండల వ్యవసాయ అధికారి శేకర్ నాయక్ వారి సమక్షంలో పంపిణీ కార్యక్రమం ప్రారంభించి నిర్వహించడమైనది,ఇంతవరకు రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతు సోదరులు వారి అవసరాన్ని బట్టి మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రం అధికారిని సంప్రదించి విత్తన వేరుశనక్కాయని పొందవచ్చని తెలియజేశారు రిజిస్ట్రేషన్ చేసుకున్నటువంటి వాళ్ళు త్వరితగతిన రిజిస్ట్రేషన్ చేయించుకుని రాయితీ వేరుశనగ విత్తన కాయలను పొందవచ్చని తెలియజేయడమైనది రైతు సోదరులు ఆలస్యం చేయక వెంటనే రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా కోరడమైనది మండలంలోని 10 రైతుసేవ మండలంలోని పని రైతు సేవ కేంద్రాల్లో విత్తన వేరుశెనక్కాయలను రైతులకు అందుబాటులో ఉంచడమైనది.

# ధర్మవరం పట్టణం వన్ టౌన్ సిఐ రెడ్డప్ప,టూ టౌన్ సీఐ జయ నాయక్ ను కలిసిన ధర్మవరం పట్టణం ఎస్సీ సెల్ అధ్యక్షుడు కిరోసిన్ పోతలయ్య







**ధర్మవరం,జూన్24.అక్షర టైమ్స్:-** ధర్మవరం పట్టణం వన్ టౌన్ సిఐ రెడ్డప్ప, టూ టౌన్ సీఐ జయ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువ,బొకేతో సత్కరించిన ధర్మవరం పట్టణం ఎస్సీ సెల్ అధ్యక్షుడు కిరోసిన్ పోతలయ్య, స్టోర్ డీలర్ గజ్జల సుబ్రమణ్యం. మీ సేవలు ధర్మవరం పట్టణ ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన కోరారు.

# ఒకటవ డివిజన్ లో విస్తృతంగా సర్ నిర్వహణ..

**జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో కలియ తిరుగుతున్న సాయి కృష్ణ**



**అనంతపురం,జూన్24.అక్షర టైమ్స్:-** సర్ కార్యక్రమాన్ని ప్రజలు నిర్లక్ష్యం చేయొద్దని.. ప్రతి ఒక్కరూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కలిగి ఉండేందుకు సర్ ప్రక్రియ ఎంతో అవసరమని జనసేన నాయకులు సాయి కృష్ణ అన్నారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టి సి వరుణ్ ఆదేశాల మేరకు.. నగర అధ్యక్షులు పొదిలి బాబురావు మార్గదర్శకంలో జనసేన నాయకులు సాయికృష్ణ ఒకటో డివిజన్ లోని ఎంజి కాలనీలో క్షేత్రస్థాయిలో కలియ తిరుగుతూ స్థానిక ప్రజలతో మమేకమవుతున్నారు. బిఎల్ ఓల ద్వారా ఇంటింటికి వెళ్లి ఓటు హక్కు ఆవశ్యకతను వివరిస్తూ.. వివరాల నమోదులో లోటుపాట్లను సవరిస్తూ.. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు.

# మృతుని కుటుంబానికి చెక్కు పంపిణీ చేసిన శ్రీరామ్ లైఫ్ ఏజీఎం హరినాథ్ రెడ్డి




**గుంతకల్,జూన్24.అక్షర టైమ్స్:-**ప్రతినిధి గుమ్మనూరు హరి అనంతపురం జిల్లా గుంతకల్ పట్టణం నందు అంజలి నగర్ డోర్ నెంబర్ 13/196, లో సి రామాంజనేయులు నివాసముంటున్న గత సంవత్సరం క్రితం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కేవలం ఒక కంతు ?20,000 కట్టి గత కొద్ది రోజులు అనారోగ్యం కారణము వల్ల చనిపోవడం జరిగింది వారి కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ మేమున్నామంటూ ముందుకు వచ్చి వారి కుటుంబానికి మొత్తంమృతుని కుటుంబానికి 2.77.629 రూపాయల చెక్కులు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజీఎం హరినాథ్ రెడ్డి బ్రాంచ్ మేనేజర్ హనుమంతు బి డి ఆ రిడివో.రామాంజనేయులు బుధవారం శ్రీరామ్ లైఫ్ కార్యాలయంలో అందజేశారు కాగా శ్రీ రామాంజనేయులుఅనే వ్యక్తి 2024లో శ్రీరామ్ లైఫ్ ప్లాన్ పాలసీని తీసుకున్నాడు ఆయన అకస్మాత్తుగా మృతి చెందడంతో సి రామాంజనేయులు కుమారుడికి శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ కుటుంబ సభ్యులకు సంజీవ్ కుమార్ కు చెక్కును అందజేశారు ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ స్టాఫ్స్ పాల్గొన్నారు.

# గుంతకల్లు పట్టణంలోని ప్రతిభ వికాస్ స్కూల్ లో నర్సరీ,ఎల్కేజీ చిన్నారులకు ఘనంగా ఫస్ట్ డే స్కూల్ కార్యక్రమం



**గుంతకల్,జూన్24.అక్షర టైమ్స్:-**ప్రతినిధి గుమ్మనూరు హరి గుంతకల్లు పట్టణంలోని ప్రతిభ వికాస్ స్కూల్లో నర్సరీ మరియు ఎల్కేజీ విద్యార్థుల కోసం "హ్యాపీ ఫస్ట్ డే స్కూల్" కార్యక్రమాన్ని ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రతిభ వికాస్ స్కూల్ ట్రెజరర్ మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ముందుగా సరస్వతి దేవి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం చిన్నారులకు "ఓం" అని రాయించి విద్యారంభం చేయించారు. ఈ సందర్భంగా డాక్టర్ పత్తి హిమబిందు మాట్లాడుతూ, విద్య అనేది జీవితానికి పునాది అని, చిన్ననాటి నుంచే మంచి సంస్కారం, క్రమశిక్షణ, నైతిక విలువలు అలవర్చుకోవడం ద్వారా విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని తెలిపారు. పాఠశాలలో తొలిసారిగా అడుగుపెడుతున్న చిన్నారులకు, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి విద్యార్థి విద్య, విజ్ఞాన రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. అలాగే ప్రతి విద్యార్థులు బాగా క్రమశిక్షణతో బాగా చదువుకొని ఉన్నంత స్థాయిలో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ భువన్ కుమార్, ఉపాధ్యాయులు, స్కూల్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.